dctelugu.com

# డిస్ట్రిక్ కాలమ్

జిల్లాల వార్తావాహిని

e-PAPER

| కరీంనగర్ | సపుంటి: 01 | సంచిక: 14 | 25 మంగళవారం, ఆగస్టు 2026 |
|---|---|---|---|

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి:: అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

**ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్**

పెద్దపల్లి :
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన ఏ.ఫాతిమా తాము 30 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని తమకు డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడి హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాలకుర్తి మండలం ఎలుకలపల్లి గేటు గ్రామానికి చెందిన ధర్మపురి శిరీష తాను ఏఎన్ఎం పూర్తి చేశానని తనకు కాంట్రాక్ట్ లేదా అవుట్సోర్సింగ్ పద్ధతిలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారది కి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన బర్ల బాపు సర్వేనెంబర్ 119 సర్వే నెంబరు లోగల రెండు ఎకరాల 25 గుంటల వ్యవసాయ భూమికి పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు తీసుకోగా ముత్తారం తహసిల్దార్ కు రాస్తూ విచారణ చేసి రిపోర్ట్ సమర్పించ వలసిందిగా అదనపు కలెక్టర్ సూచించారు.


# ఆగస్టు 29న జాబ్ మేళా

## కరీంనగర్‌లో రిలయన్స్ జియో నియామకాలు

**కరీంనగర్ (డిసి తెలుగు):**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రముఖ టెలికాం సంస్థ 'రిలయన్స్ జియో' (Reliance Jio) లో ఉద్యోగాలు సాధించేందుకు మంచి అవకాశం లభించింది. ఈ నెల 29న (శనివారం) కరీంనగర్ జిల్లా ఉపాధి కార్యాలయంలో ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి వై. తిరుపతి రావు తెలిపారు.

**ఖాళీలు అర్హతల వివరాలు:**



GOVERNMENT OF TELANGANA
DEPRTMENT OF EMPLOYMENT & TRAINING
PRESS NOTE KRIMNAGAR. 24.08.2026

జిల్లా ఉపాధి అధికారి కార్యాలయం, కరీంనగర్ జారీ చేయనైనది.

ప్రచురణార్థం
29.08.2026 శనివారంరోజున జాబ్ మేళా నిర్వాహణ

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు కరీంనగర్ లోని RELIANCE JIO లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 29.08.2026 శనివారం రోజున ప్రభుత్వ ఈ-సేవ కేంద్రం, కాశ్మీర్ గడ్డ పై అంతస్తులో గల జిల్లా ఉపాధి కార్యాలయం కరీంనగర్ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు.

| COMPANY | NAME OF THE | No.of | QUALIFICATIO | GENDER | AGE | WORKING | SALARY |
|---|---|---|---|---|---|---|---|

నెట్‌వర్క్ డిప్లొమా ఇంజనీర్ ట్రైనీ (10 పోస్టులు): 2023, 2024, 2025, 2026 లలో డిప్లొమా పూర్తి చేసిన ఫ్రెషర్స్ దరఖాస్తు చేసుకోవచ్చు.
సేల్స్ ఎగ్జిక్యూటివ్ (10 పోస్టులు): ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులు.
వయోపరిమితి: 18 నుండి 28 సంవత్సరాల మధ్య ఉండాలి. (కేవలం పురుష అభ్యర్థులకు మాత్రమే అవకాశం).
జీతం: రూ. 12,000 నుండి రూ. 25,000 వరకు.
పనిచేయాల్సిన ప్రాంతాలు: బెల్లంపల్లి, కామారెడ్డి, ఖమ్మం.

**నేరుగా ఇంటర్వ్యూలు:**

అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆగస్టు 29న ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు కరీంనగర్‌లోని కాశ్మీర్‌గడ్డ, ప్రభుత్వ ఈ–సేవ కేంద్రం పైఅంతస్తులో ఉన్న జిల్లా ఉపాధి కార్యాలయానికి హాజరుకావాల్సి ఉంటుంది.

**హాజరయ్యేవారు తేవలసిన పత్రాలు:**

అభ్యర్థులు తమ రెజ్యూమ్ (Resume), డిప్లొమా/డిగ్రీ సర్టిఫికెట్లు, SSC మెమో, ఆధార్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం (Caste), స్టడీ సర్టిఫికెట్లు మరియు వీటన్నింటికి సంబంధించిన ఒక సెట్ జిరాక్స్ ప్రతులను వెంట తీసుకురావాలి. మరిన్ని వివరాల కోసం 9908230384, 9963357250 సెల్ నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి సూచించారు.




# పైరవీలకు ఆస్కారం లేదు

- పారదర్శకంగా అంగన్వాడీ టీచర్ల ఎంపిక ప్రక్రియ
- 60 పోస్టులకు 2,167 దరఖాస్తులు
- మెరిట్, మౌఖిక పరీక్ష ఆధారంగానే ఎంపిక
- జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి

**కరీంనగర్ డీసీ**

అంగన్వాడి టీచర్ల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని, ఎలాంటి పైరవీలకు ఆస్కారం ఉండబోదని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టులో 20 అంగన్వాడి టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయగా 535 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. హుజురాబాద్ ప్రాజెక్టులో 16 పోస్టులకు 449, కరీంనగర్ రూరల్ ప్రాజెక్టులో 16 పోస్టులకు 574, కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టులో 8 పోస్టులకు 609 మంది దరఖాస్తు చేశారని పేర్కొన్నారు. మొత్తంగా జిల్లాలో 60 పోస్టులకు గాను 2,167 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

ఆగస్టు ఒకటో తేదీ నుండి 15 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసిందని, సంబంధిత ఐసిడిఎస్ కార్యాలయాల సిడిపిఓలు దరఖాస్తులన్నింటిని డౌన్లోడ్ చేసుకోవడం పూర్తయిందని తెలిపారు. త్వరలో అభ్యర్థుల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను ప్రారంభిస్తామని, వెరిఫికేషన్ తేదీని అభ్యర్థులకు తెలియజేస్తామని పేర్కొన్నారు.

**పైరవీలకు ఆస్కారం లేదు**

అంగన్వాడి టీచర్ల ఎంపిక ప్రక్రియలో ఎలాంటి పైరవీలకు ఆస్కారం లేదని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. ఇంటర్ మార్కుల మెరిట్, ప్రత్యేక కేటగిరీల వారీ మార్కులు (వితంతువులు, అనాథలు, దివ్యాంగులు), జిల్లా ఎంపిక కమిటీ నిర్వహించే ఇంటర్వ్యూ ఆధారంగా మాత్రమే అభ్యర్థి ఎంపిక చేయబడతారని వివరించారు. ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తామని చెబితే వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకమని తెలిపారు.

## ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

**ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి**

**జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**

పెద్దపల్లి, :
ఆగస్టు 27న రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు,వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.
ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిసమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణశ్రీ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు,వార్డు సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ భవనంలో, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రంలో సభలు నిర్వహించాలని తెలిపారు. సంబంధిత బీఎల్ఓలు, చునావ్ పాఠశాల సభ్యులు సభల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
గ్రామ సభలు,వార్డు సభల నిర్వహణపై బీఎల్ఓల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. సభల వద్ద లిఫారం-6, ఫారం-7, ఫారం-8 తదితర అవసరమైన ఫారాలను సిద్ధంగా ఉంచాలనిలితెలిపారు.
గ్రామ సభ,వార్డు సభలో బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని, జాబితాలో పేరు లేని అర్హత కలిగిన భారతీయ పౌరులను గుర్తించాలని సూచించారు.
01.10.2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే వారు ఫారం-6తో పాటు డిక్లరేషన్ ఫారం, అవసరమైన ఆధారాలను సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.

## వెలిచాలలో 5వ విడత శ్రమదానం




**రామడుగు డీసీ**

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 5వ విడత శ్రమదానం కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో గ్రామపంచాయతీ ప్రతి వారం శ్రమదానం కార్యక్రమాన్ని చేపడుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 5వ వారంలో ఇందిరమ్మ కాలనీని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీర్ల నర్సింగ రావు , పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాలనీలోని రోడ్లకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. మురుగు కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పారిశుద్ధ్య పనులు చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరి డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీర్ల నర్సింగ రావు మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త సేకరణ వాహనంలోనే వేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ శ్రమదానం కార్యక్రమంలో యువకులు, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని తమ సహకారం అందించారు.

## పిల్లలు ఆకలితో పాఠశాలకు వెళ్లే పరిస్థితి ఉండకూడదు... పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### మంథనిలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రారంభించిన మంత్రి




**మంథని :**
పిల్లలు ఆకలితో పాఠశాలకు వెళ్లే పరిస్థితి ఉండకూడదని, ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించి వారి ఆరోగ్యం, శారీరక ఎదుగుదలతో పాటు చదువుపై ఏకాగ్రత పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.
మంథనిలో సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధులతో సుమారు రూ.7.5 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం కిచెన్‌లో తయారు చేసిన అల్పాహారాన్ని విద్యార్థులతో కలిసి మంత్రి స్వీకరించారు.
ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, 2011లో హరే రామ హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆసుపత్రుల్లోని రోగుల సహాయకులకు ఆహారం అందించే కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ కార్యక్రమం అమలు అవుతోందన్నారు. హరే రామ హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఏ.సి. భక్తివేదాంత స్వామి ప్రభుపాద 10 మైళ్ల పరిధిలో ఒక్కరు కూడా ఆకలితో ఉండకూడదనేలి సందేశం తెలంగాణ ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలిచిందని మంత్రి తెలిపారు. హరే రామ హరే కృష్ణ చారిటబుల్ ట్రస్ట్‌తో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఆహార భద్రత కల్పించే కార్యక్రమాలను చేపడుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో తొలుత కొడంగల్ నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించామని మంత్రి తెలిపారు. ఈ పథకం అమలుతో కొడంగల్ నియోజకవర్గంలో పాఠశాల విద్యార్థుల హాజరు 21 శాతం పెరిగిందని పేర్కొన్నారు.